# నమస్తే తెలంగాణ

DISTRICT SUPPLEMENT

# పెద్దపల్లి

మంగళవారం 17 అక్టోబర్ 2023
TUESDAY, OCTOBER 17, 2023

PEDDAPALLI

పేజీలు : 12
PAGES


## కొప్పుల, పుట్ట, కోరుకంటికి బీఫామ్స్

పెద్దపల్లి జిల్లా పరిధిలోని బీఆర్ఎస్ అసెంబ్లీ స్థానాల అభ్యర్థులు సోమవారం హైదరాబాద్‌లో పార్టీ అధినేత, సీఎం కేసీఆర్ చేతుల మీదుగా బీ ఫామ్స్ అందుకున్నారు. ధర్మపురి అభ్యర్థి, మంత్రి కొప్పుల ఈశ్వర్, మంథని అభ్యర్థి, జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్, రామగుండం, అభ్యర్థి, ఎమ్మెల్యే కోరుకంటి చందర్ బీ ఫామ్స్ తీసుకున్నారు.





సిరిసిల్ల: సిద్ధమవుతున్న సభావేదిక




- సమైక్య పాలనలో ఉరిసిల్లగా ముద్ర
- సిరిసిల్లను సిరులకు నిలయంగా మార్చి చూపిస్తానని ఆనాడే చెప్పిన అధినేత
- బంగారు తెలంగాణ చూసేందుకు బతికుండాలని నేతన్నలకు విజ్ఞప్తి
- స్వరాష్ట్రంలో సిరిశాలగా మార్చిన సీఎం
- ఇచ్చిన ప్రతి హామీ వంద శాతం అమలు
- కండ్ల ముందు ప్రగతి ఫలాలు
- వస్త్ర పరిశ్రమకు జీవం.. ఆగిన ఆత్మహత్యలు
- మెట్ట ప్రాంతాన్ని అభిషేకిస్తున్న కాళేశ్వరం జలాలు
- నేడు సిరిసిల్లకు కేసీఆర్ రాక
- ప్రజా ఆశీర్వాద సభకు భారీ ఏర్పాట్లు

### మాటిచ్చి.. సిరుల సిరిసిల్లగా మార్చి..

# ప్రజా ఆశీర్వాదం కోసం

## నేడు కార్మికక్షేత్రంలో ప్రగతి ప్రదాత కేసీఆర్ సభ

*2014, 2018 ఎన్నికల సమయంలో చెప్పినట్టుగానే సీఎం కేసీఆర్, సిరిసిల్లను సిరుల ఖిల్లాగా మార్చారు. ఉద్యమ సమయం నుంచి నాటి ఎన్నికల వరకు ఇచ్చిన ప్రతి హామీనీ వంద శాతం అమలు చేయడమే కాదు, మంత్రి కేటీఆర్ కృషితో ప్రగతి ఫలాలను కండ్ల ముందు ఆవిష్కరించారు. నాటి సమైక్య పాలనలో ఆకలిచావులు, ఆత్మహత్యలతో ఉరిసిల్లగా పడిన ముద్రను తొలగించడమే కాదు, కుదేలైన వస్త్ర పరిశ్రమకు జీవం పోశారు. 'నేతన్నల్లారా మీరు ఆత్మహత్యలు చేసుకోవద్దు. బంగారు తెలంగాణ చూసేందుకు బతికుండాలి' అని ఆనాడు విజ్ఞప్తి చేసిన ఆయన, నేడు నేత కార్మికులకు భరోసా కల్పించారు. కరువుతో తండ్లాడిన మెట్టప్రాంతాన్ని కాళేశ్వర జలాలతో అభిషేకించారు. సిరిసిల్లను కొత్తగా జిల్లాగా ఏర్పాటు చేసి అభివృద్ధిని పరుగులు పెట్టించారు. ఇప్పుడు మరోసారి ప్రజల ఆశీర్వాదం కోసం వస్తున్నారు. మంగళవారం సిరిసిల్ల గడ్డపై నిర్వహించే ప్రజా ఆశీర్వాద సభలో ఆయన పాల్గొననుండగా, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ నేతృత్వంలో భారీ ఏర్పాట్లు చేశారు.*

**- కరీంనగర్, అక్టోబర్ 16 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)/ రాజన్న సిరిసిల్ల (నమస్తే తెలంగాణ)**


..వివరాలు IVలో




## మొనగాడికి, మోసగాళ్లకు

# మధ్య పోటీ

- బీఆర్ఎస్ మ్యానిఫెస్టోకు విశేష స్పందన
- కాంగ్రెసోళ్లకు మరోసారి భంగపాటు తప్పదు
- నియోజకవర్గంలో గత ఎమ్మెల్యే చేసిన అభివృద్ధి శూన్యం
- ప్రతిపక్ష నాయకులు గ్రామాల్లోకి వస్తే నిలదీయాలి
- ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి
- పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటా ప్రచారం
- ఊరూరా మంగళ హారతులతో స్వాగతం పలికిన మహిళలు


..8లో


పెద్దపల్లి: వృద్ధురాలిని ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి



## మ్యానిఫెస్టోతో బేజారవుతున్న ప్రతిపక్షాలు

- అన్ని వర్గాల సంక్షేమం కోసం సీఎం ప్రణాళిక
- మళ్లీ కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం కావడం ఖాయం
- మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి
- పెద్దపల్లి ఎంపీ బోర్లకుంట వెంకటేశ్ నేతకాని
- ఎర్రగుంటపల్లి లో బీఆర్ఎస్ నాయకులతో సమావేశం


..వివరాలు 8లో




ధర్మారం: ఎర్రగుంటపల్లి బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ బోర్లకుంట వెంకటేశ్ నేతకాని